బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు, డి.నెం.36-1-25, విజయ గ్యాస్ గోడౌన్ దగ్గర, కెనాల్ రోడ్డు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001 (ఫోన్ : 08812-230896)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు**కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాదీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీత/హామీదారు వివరములు : ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ ఫుడ్స్, రిజిష్టర్డు ఆఫీస్ : డి.నెం.27-4-3-జి2, తాడిమల్లవారి వీధి, శ్రీ రామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534002. **బ్రాంచ్ ఆఫీస్ :** డి.నెం.24ఎ-9-5, లేబర్ ఆఫీస్ దగ్గర, అశోక్ నగర్, ఏలూరు- 534002 మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న **పార్టనర్స్ : 1. శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ (వివిఎస్‌వివిఎస్ వర్మ),** తండ్రి : కృష్ణంరాజు వత్సవాయి, ఇ.నెం.259, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500059. **2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి,** భర్త : వీర బ్రహ్మోజీరావు, ఫ్లాట్ నెం.ఎ2, ల్యాండ్ మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, బివిఎస్‌ఎల్ ఆఫీస్ రోడ్డు ఎదురుగా, వల్లూరి వారి వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520013 **(ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.75410400000298)**

డిమాండ్ నోటీసు తేది:	స్వాధీనత నోటీసు తేది:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది:	రూల్ 8(6) నోటీసు
24.08.2023	24.11.2023	28-11-2023	తేది:09-07-2024

చెల్లించవలసిన మొత్తం: తేది.07-07-2024 నాటికి **రూ.5,42,33,210.72/-** (అక్షరాల ఐదు కోట్ల నలభై రెండు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల పది రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) **+ తేది.08-07-2024** నుండి వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి-1 : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బ్లాక్ నెం.4, వార్డు నెం.8, ఫతేనగర్ గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.లు 74/పి & 75/పి లోని 24,425.80 చ.గ.ల స్థలం మొత్తంలో 37.12 చ.గ.ల అనిర్దేశ్యపు ఉమ్మడి వాటాతో జనప్రియ మెట్రోపాలిస్ వద్ద జనప్రియ క్లాసిక్ హోమ్, బ్లాక్ నెం.2 (మోనాలిసా), 2వ అంతస్తు నందు 1125 చ.అ.ల నిర్మాణ ఏరియా, మున్సిపల్ నెం.8-4-368/ఎ3 & ఎ4/బి-2/2212 (PTIN నెం.1190892487)తో గల నివాస ఫ్లాట్ నెం.2212 యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు : తూర్పు :** మెట్లకు దారి, **దక్షిణం :** ఫ్లాట్ నెం.2211, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.2213.

ఆస్తి-2 : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బ్లాక్ నెం.4, వార్డు నెం.8, ఫతేనగర్ గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.లు 74/పి & 75/పి లోని 24,425.80 చ.గ.ల స్థలం మొత్తంలో 37.12 చ.గ.ల అనిర్దేశ్యపు ఉమ్మడి వాటాతో జనప్రియ మెట్రోపాలిస్ వద్ద జనప్రియ క్లాసిక్ హోమ్, బ్లాక్ నెం.2 (మోనాలిసా), 2వ అంతస్తు నందు 1125 చ.అ.ల నిర్మాణ ఏరియా, మున్సిపల్ నెం.8-4-368/ఎ3 & ఎ4/బి-2/2213 (PTIN నెం.1190892488)తో గల నివాస ఫ్లాట్ నెం.2213 యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు : తూర్పు :** మెట్లకు దారి, **దక్షిణం :** ఫ్లాట్ నెం.2212, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** లిఫ్ట్, ఓపెన్ టు స్కై

తేది : 15-07-2024 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : ఏలూరు బ్యాంక్ ఆఫ్ బరోడా

యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు

యువజనోత్సవాల్లో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ

జూబ్లీహిల్స్, జూలై 15: రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారాభవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, మీర్జా రెహ్మాత్ బేగ్ ఖాద్రీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఆయన ప్రారంభించారు. సెట్విన్ ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశపెట్టనున్న కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరించిన అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న సెట్విన్ సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదన్నారు. యువత డ్రగ్స్ బారినపడి పెడదోవ పట్టకుండా సెట్విన్ ద్వారా చేపట్టే శిక్షణతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించే క్రీడలు, సంస్కృతిని ప్రతిబింబించే అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. శాసనమండలి సభ్యురాలు సురభి వాణీదేవి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకులకు అధునాతన కోర్సులను ప్రవేశపెట్టి, శిక్షణ ఇచ్చేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. సెట్విన్ ఎండి కె.వేణుగోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో పర్యావరణ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యూటీషియన్ విద్యార్థులతో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షోతో పాటు తెలంగాణ చేనేత వస్త్రాలు, పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, గొల్లభామ చీరలతో ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థుల సంప్రదాయ ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివరాంరెడ్డి, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్ రెడ్డి, జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి, సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్ ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశపెట్టనున్న కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, మీర్జా రెహ్మాత్ బేగ్ ఖాద్రీ, సెట్విన్ ఎండీ వేణుగోపాల్‌రావు తదితరులు

ట్రాన్స్‌జెండర్ హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

వీడిన ట్రాన్స్‌జెండర్ హత్య కేసు మిస్టరీ

అమీర్‌పేట, జూలై 15: సంచలనం సృష్టించిన ట్రాన్స్‌జెండర్ షీలా హత్య కేసు మిస్టరీ వీడింది. నలుగురు పాత నేరస్తులను అరెస్టు చేసిన సనత్‌నగర్ పోలీసులు సోమవారం వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు వివరాలను బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ వెల్లడించారు. బాలానగర్ రాజుకాలనీకి చెందిన సాగర్ సింగ్, ప్రవీణ్, సురారం ప్రాంతానికి చెందిన కరణ్ బిశ్వజిత్, రాజుకాలనీకి చెందిన బి.అభినవ్ స్నేహితులు. వీరు నిత్యం గంజాయి మత్తులో పలువురిని డబ్బుల కోసం వేధిస్తూ.. దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. వీరిపై కేసులు కూడా ఉన్నాయి. ట్రాన్స్‌జెండర్ షీలా ఈ నెల 12న ఉదయం 4 గంటల సమయంలో సాగర్ సింగ్, ప్రవీణ్, కరణ్, అభినవ్‌కు కనిపించింది. ఈ నలుగురు డబ్బు కోసం షీలాను వేధించడంతో తన వద్దనున్న రూ.3 వేలు వారికిచ్చింది. ఈ డబ్బు సరిపోవంటూ షీలాను ఇంటికి తీసుకెళ్లి అక్కడ కూడా డబ్బుల కోసం వెతికారు. చివరికి ఫోన్ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేయాలంటూ కత్తి, కర్రలతో గాయాలు చేశారు. భయంతో షీలా జీ-పే.. పాస్‌వర్డ్ చెప్పింది. ఆ పాస్‌వర్డ్ తప్పని తేలడంతో వారు ఆగ్రహంతో మరింత తీవ్రంగా గాయపర్చడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని తెల్లవారక ముందే పడేయాలనే ఆలోచనతో ఫతేనగర్ వాల్మీకినగర్‌లోని శ్మశానవాటిక దగ్గరలో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో పడవేసి వెళ్లిపోయారు. ఉదయం సమాచారం అందుకున్న సనత్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా కేసును ఛేదించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్దనుంచి రూ.2,500నగదు, ఒక కత్తి, మోటర్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఏసీపీ ఎం.హనుమంతరావు, సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి, బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, సనత్‌నగర్ డీఐ నాగిరెడ్డితో పాటు పీసీలు శ్రీనివాస్ (క్లైమ్), శేఖర్, సతీష్, శ్రీశైలం, కృష్ణమోహన్‌ను డీసీపీ సురేశ్‌కుమార్ అభినందించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శేరిలింగంపల్లి, జూలై 15: వాహనం ఢీకొని గచ్చిబౌలి బయోడైవర్సిటీ ఫ్లై ఓవర్ పైనుంచి కిందపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. రాయదుర్గం పోలీసుల కథనం ప్రకారం.. రాయదుర్గం ప్రాంతానికి చెందిన సోము సాంబశివరావు (30) మోటర్ సైకిల్‌పై తిరుగుతూ టిఫిన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. సోమవారం ఉదయం సాంబశివరావు రాయదుర్గం వైపు నుంచి మాదాపూర్ మైండ్ స్పేస్ జంక్షన్ వైపు వెళ్తుండగా.. మార్గమధ్యలో ఉన్న గచ్చిబౌలి బయోడైవర్సిటీ ఫ్లై ఓవర్‌పై వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఫ్లై ఓవర్ పైనుంచి ఎగిరి కిందపడ్డ సాంబశివరావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

రైలు ఢీకొని..

మారేడ్‌పల్లి, జూలై 15: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదం సికింద్రాబాద్ రైల్వే పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన బాబు (33) బార్బర్. సోమవారం ఉదయం 4.30 గంటలకు దుకాణానికి వెళ్తున్నట్టు ఇంట్లో చెప్పి బయటకు వచ్చాడు. 6.10 గంటల సమయంలో గౌడవెల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 1 నుంచి మూత్ర విసర్జన కోసం పట్టాలు దాటుతుండగా, రైలు ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్లో యువకుడి..

కాచిగూడ, జూలై 15: కొంగు రైల్లో ఓ యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. కీసర పరిధిలోని రాంపల్లి ప్రాంతానికి చెందిన చెన్నయ్య దర్గా (28) కూలీ. సోమవారం ఉదయం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో ఆగి ఉన్న కొంగు రైల్లోని జనరల్ బోగీలో అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు లక్ష్మణాచారి తెలిపారు.

లైంగికదాడి.. నిందితుల కోసం గాలింపు

అల్వాల్ పీఎస్ పరిధిలో ఘటన

మల్కాజిగిరి, జూలై 15: వివాహితపై లైంగికదాడి చేసి తప్పించుకు తిరుగుతున్న నిందితుల కోసం అల్వాల్ పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. యాప్రాల్‌లో ఓ మహిళ శుక్రవారం సాయంత్రం ఉబెర్ ఆటోను బుక్ చేసింది. అక్కడి నుంచి అల్వాల్‌కు వచ్చింది. పని ముగించుకొని అదే ఆటోలో తిరిగి ప్రయాణమైంది. అయితే, ఆటో డ్రైవర్ ఆ మహిళను మభ్యపెట్టి వివిధ కాలనీల చుట్టూ తిప్పుతూ.. స్థానికంగా ఉన్న ఓ వైన్ షాపు వద్ద ఆటో ఆపాడు. దీంతో ఆ మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రైవర్ అక్కడున్న ఇద్దరిని ఆటోలో ఎక్కించుకున్నాడు. వారు మద్యం తాగుతుండగా మహిళకు అనుమానం వచ్చి అభ్యంతరం చెప్పింది. అయినా.. వినకుండా ఆటోలో అల్వాల్‌లోని వెంకట్రావు లైన్‌లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లారు. అక్కడ ఆమెను బెదిరించి అక్కడున్న కారులోకి ఎక్కించారు. ఆటో డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కారులో ఆ ఇద్దరు కలిసి మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డారు. శనివారం తెల్లావారుజామున ఇద్దరి నుంచి తప్పించుకున్న బాధిత మహిళ రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో వచ్చిన ఓ ఆటో డ్రైవర్ సహాయంతో సమీపంలోని గణేశ్ ఆలయం వద్దకు వచ్చి 100 నంబర్‌కు కాల్‌చేసి, విషయాన్ని పోలీసులకు వివరించింది. వెంటనే బొల్లారం పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, బాధిత మహిళను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొనివెళ్లారు. అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో కేసును అల్వాల్ పీఎస్‌కు బదిలీ చేశారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్‌ను సంప్రదించగా.. కేసు దర్యాప్తులో ఉన్నదని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

దుండిగల్‌లో గంజాయి.. ఒకరి అరెస్టు

దుండిగల్, జూలై 15: సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఓ సెక్యూరిటీ గార్డు గంజాయి దందాలోకి దిగి పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన శుభకంత జన రెండేండ్ల కిందట ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి గాగిల్లాపూర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకొని ఉంటూ.. ప్రీమియర్ ఇంజినీర్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. వచ్చే జీతం సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తన స్నేహితుడి ద్వారా గంజాయిని విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఒడిశాలో ఉండే తన మిత్రుడు జిల్లు ద్వారా రూ.15 వేలకు 4 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, గాగిల్లాపూర్‌కు తీసుకువచ్చి తన గదిలో నిల్వ చేశాడు. తనకు తెలిసిన వ్యక్తి అమిత్‌కు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు, దుండిగల్ పోలీసులతో కలిసి శుభకంత జన ఉంటున్న గదిని తనిఖీ చేయగా 3.8 కిలోల గంజాయి ప్యాకెట్లు లభించాయి. విచారణలో ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చినట్లు అంగీకరించాడు. కేసు నమోదు చేసిన దుండిగల్ పోలీసులు శుభకంత జనను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగికి సైబర్ నేరగాళ్ల బురిడీ

మల్కాజిగిరి, జూలై 15: ఆర్టీసీ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించి..దోచుకున్నారు. అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. మచ్చ బొల్లారంలో నివసిస్తున్న మధుసూదన్ ఆర్టీసీలో పనిచేస్తున్నాడు. అతడి కుమారుడు రాహుల్ ఈ నెల 12న టూర్‌కు వెళ్లాడు. సోమవారం మధుసూదన్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. స్పెషల్ బ్రాంచ్ పోలీసులమంటూ పరిచయం చేసుకున్నారు. మీ కుమారుడు డ్రగ్స్ కేసులో పట్టుబడ్డాడు.. వెంటనే తమను సంప్రదించాలన్నారు. ఆ వెంటనే టూర్‌కు వెళ్లిన కుమారుడు రాహుల్‌కు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. మధుసూదన్‌కు గుర్తు తెలియని ఫోన్ నుంచి మరోసారి కాల్ వచ్చింది. మీ కుమారుడిని కేసు నుంచి తప్పించాలంటే రూ.50 వేలు పంపించాలన్నారు. భయంతో రూ.50 వేలు పంపించాడు. కొంత సమయం తర్వాత ఇంకో లక్ష పంపించాలన్నారు. అనుమానంతో వెంటనే తమ బంధువులకు విషయాన్ని చెప్పాడు. ఆ సమయంలోనే కుమారుడి నుంచి కాల్ వచ్చింది. ప్రస్తుతం తిరుమల తిరుపతి దర్శనానికి వచ్చానని, గుడిలోకి వెళ్లే సమయంలో ఫోన్ స్విచ్ఛాఫ్ చేశానని తెలిపాడు. జరిగిన విషయాన్ని కుమారుడితో చెప్పాడు. వెంటనే అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని తండ్రికి సూచించాడు. మధుసూదన్ అల్వాల్ పోలీస్ స్టేషన్‌లోని సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

డ్యాన్స్ మాస్టర్ రిమాండ్

పీర్జాదిగూడ, జూలై 15: అభం శుభం తెలియని ఓ చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ డ్యాన్స్ మాస్టర్‌ను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ నివాసి సార రవికుమార్ (36) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో రెండేండ్లుగా డ్యాన్స్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. గత శుక్రవారం పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న ఐదేండ్ల చిన్నారికి డ్యాన్స్ ప్రాక్టీస్ చేయిస్తున్న సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన ఆ చిన్నారి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. శనివారం, ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో సోమవారం తల్లిదండ్రులు స్కూల్‌కు వచ్చి.. యాజమాన్యాన్ని నిలదీశారు. అనంతరం డ్యాన్స్ మాస్టర్‌కు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులు సమాచారమిచ్చారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు రవికుమార్‌ను పాఠశాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ పోలీసులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

లిఫ్ట్ తెగిపడి ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు

మియాపూర్, జూలై 15: నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం లిఫ్ట్ ఒక్కసారిగా కింద పడటంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ దుర్గారామలింగప్రసాద్ కథనం ప్రకారం.. మియాపూర్ గోపాల్‌నగర్‌లో ఫార్చ్యూన్ హైట్స్ బహుళ అంతస్తుల భవనం నిర్మాణంలో ఉంది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లక్ష్మీనారాయణ(56), మరో ఇద్దరు కార్మికులు అర్బాజ్ , సద్దాం హుస్సేన్ కలిసి 12వ అంతస్తులో లిఫ్ట్ నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. మరమ్మతు పనుల్లో ఉండగా 9వ అంతస్తులో ఇనుప వైరు ఒక్కసారిగా తెగిపోయి.. లిఫ్ట్ కింద పడింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ సహా ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానకు తరలించగా లక్ష్మీనారాయణ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఫార్చ్యూన్ హైట్స్ అపార్టుమెంటు నిర్మాణ సంస్థ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి తన తండ్రి చనిపోయాడంటూ మృతుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తితో వైద్యులు

మల్లారెడ్డిలో తొలి ట్రాన్స్‌প్లాంట్

జూబ్లీహిల్స్, జూలై 15: నేటి సమాజంలో అవయవదానం అత్యంత అవసరమైనదని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామాయంపేటకు చెందిన వ్యక్తిని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు తరలించగా బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు రాగా.. తొలి ట్రాన్స్‌প্লాంటేషన్ ప్రక్రియను ప్రారంభించారు. అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని మల్లారెడ్డి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతి అన్నారు.

నకిలీ విద్యుత్ సామగ్రి.. వ్యక్తి అరెస్టు

సుల్తాన్‌బజార్, జూలై 15: పేరొందిన కంపెనీలకు చెందిన సామగ్రిగా నమ్మిస్తూ నకిలీ విద్యుత్ సామగ్రిని ప్రజలకు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని టాస్క్‌ఫోర్స్, అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ. 77 లక్షల విలువైన విద్యుత్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నగర టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్. సుదీంద్ర సోమవారం ఓ ప్రకటనలో వివరాల ను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 14న రాత్రి జాంబాగ్ పూసల బస్తీలోని గోదామ్‌పై పోలీసులు దాడి చేసి.. అఫ్జల్‌గంజ్ ప్రాంతానికి చెందిన వ్యాపారి దయారాం చౌదరీ (21)ని అరెస్టు చేశారు. నిందితుడికి చెందిన గోదాముల్లో పేరొందిన సంస్థల నకిలీ విద్యుత్ సామగ్రి లభించింది. ఈ సామగ్రిని దేశంలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసుల గుర్తించారు. స్టెబిలైజర్లు, కేబుల్ తీగలు, ఖాళీ బాక్సులతో పాటు ఇతర ముడి సరుకులు, సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన దయారాం చౌదరీ ఐదేళ్ల కిందట నగరానికి వలసొచ్చి బావమరిది